నమస్తే తెలంగాణ

మన పత్రిక మన ఆత్మగౌరవం

# బెలారస్‌లో ఉన్నత విద్యపై భారత్ విద్యార్థుల ఆసక్తి

బంజారాహిల్స్, జూలై 11(నమస్తే తెలంగాణ) : యూరోప్ ఖండంలో అభివృద్ధి చెందిన దేశమైన ఒకటైన బెలారస్‌లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు భారత్‌కు చెందిన విద్యార్థులు ఆసక్తి చూపిస్తున్నారని న్యూఢిల్లీలో బెలారస్ రిపబ్లిక్ రాయబార కార్యాలయం కార్యదర్శి సెర్గీయ్ ట్రాట్స్యుక్ అన్నారు. శనివారం బంజారాహిల్స్ రోడ్ నెం 12లోని హోటల్ ఫార్చ్యూన్ వల్లభలో మెడికో అబ్రాడ్ కన్సల్టెన్సీ సంస్థ ఆధ్వర్యంలో బెలారుస్‌లో వైద్య విద్య అనే అంశంపై జాతీయ స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పాల్గొని మెడికల్ ఎడ్యుకేషన్‌లోని అవకాశాల గురించి బెలారుస్‌కు చెందిన ప్రఖ్యాత గోమెల్ స్టేట్ మెడికల్ యూనివర్సిటీ వైస్ డీన్ నటాలియా ఎన్ ఉసావాతో మాట్లాడి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో మెడికో అబ్రాడ్ సంస్థ చైర్మెన్ వి.రాజారామన్ తదితరులు పాల్గొన్నారు.




సదస్సులో మాట్లాడుతున్న షెర్గీయ్ ట్రాట్స్యుక్